జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 2-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



నల్గొండ, జులై 1

వానాకాలంలో వర్షాలతో పాటు పిడుగులు పడటం, వరద తాకిడి వాగులు, వంకలు పొంగి పొర్లడం, విషసర్పాల సంచారం, విద్యుత్ ప్రమాదాలలు జరిగే ఆవకాశాలున్నాయి. అన్నదాతలు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని నిపుణులు, వైద్యులు పేర్కొంటున్నారు. వానాకాలం ప్రారంభమై పదిరోజులు గడుస్తున్నది. తొలకరి వర్షాలు కురవడంతో ఏ గ్రామంలో చూసినా వ్యవసాయపనులు ఊపందుకున్నాయి. రైతులు అరకలు, వ్యవసాయ పనిముట్లతో పొలాల వైపు పరుగులు తీస్తున్నారు. ఈక్రమంలో జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. వానాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం విద్యుత్ వినియోగం తప్పనిసరి. కావున పొలాలకు నీళ్లు పారించబోయే సమయంలో రైతులు ప్రమాదాలకు గురవు తుంటారు. స్టాటర్ల బిగింపు, బోర్ మోటార్ కనెక్షన్ మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర వర్షం పడిన సమయంలో వాటి దగ్గరకు వెళ్లకూడదు. రైతులు ఫీజు మార్చేందుకు నేరుగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లరాదు. వ్యవసాయ మోటార్లు తడవకుండా చూసుకోవడంతోపాటు ఎర్తింగ్ ఉండాలి. మోటార్లకు విద్యుత్‌సరఫరా చేసే సర్వీస్ వైర్లకు ఎట్టి పరిస్థితుల్లో జాయింట్లు లేకుండా చూడాలి. విద్యుత్‌పై పూర్తి అవగాహన లేని రైతులు వాటి జోలికి వెళ్లక పోవడమే మంచిదని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు.




- వానాకాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు - ముందస్తు జాగ్రత్తలు మేలు - కరెంటు మరమ్మతులు వద్దు
- వర్షాలు పడేటప్పుడు జాగ్రత్త - రైతులు అప్రమత్తంగా ఉండాలన్న నిపుణులు

## రెండు చోట్ల ఓటు ఉంటే ఒకటి కట్

-ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు
-ఇంటింటికి వెళ్లి 'సర్' కార్యక్రమం తనిఖీ
ఒకే కుటుంబం.. ఒకే పోలింగ్ కేంద్రం ఉండాలి
-బిఎల్ఓలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం

మిగతా 3లో...



## చదువు ఎలా సాగుతుంది ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా

-హుజూర్ నగర్ గర్ల్స్ హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
-చాక్ పీస్ పట్టి విద్యార్థులకు లెక్కలు నేర్పిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్ నగర్ జూలై 01 (ప్రజా జ్యోతి):** చదువుతో పాటు క్రమశిక్షణపై విద్యార్థులకు దిశానిర్దేశం ఆయన జిల్లాకు బాస్.. నిత్యం ఫైళ్లు, సమీక్షలతో బిజీగా ఉంటారు. కానీ, ఒక్కసారిగా కలెక్టర్ తన హోదాను పక్కన పెట్టి లెక్కల మేస్టార్ అవతారమెత్తారు. చేతిలో చాక్ పీస్ పట్టుకుని బ్లాక్ బోర్డుపై లెక్కలు వేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. బ్లాక్ బోర్డు వద్దకు వెళ్లి-పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ నేరుగా తరగతి గదిలోకి వెళ్లారు. అక్కడ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. చదువు ఎలా సాగుతోంది. ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా అని ఆరా తీశారు.

మిగతా 3లో...

ఎన్నికల హామీలు అమలు చేయాలని కలెక్టరేట్‌ను

## ముట్టడించిన సిపిఐ శ్రేణులు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 01(ప్రజాజ్యోతి):** ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలోజరిగిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి

మిగతా 3లో...

## కోదాడ వాసి సేకు నాగ సంయుక్తరాణికి వైద్య శిరోమణి అవార్డు



**కోదాడ టౌన్,జూలై 01 (ప్రజా జ్యోతి):** కోదాడకి చెందిన యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో, వాసవి క్లబ్స్ రీజియన్ 8 జోన్ చైర్మన్ సేకు శ్రీనివాసరావు కుమార్తె హోమియో వైద్యురాలు డా: సేకు నాగ సంయుక్తరాణి కి వైద్య శిరోమణి 2026 అవార్డు అందుకున్నారు. బుధవారం సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా మెగాసిటీ, నవకళా వేదిక, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకను భాస్కర ఆడిటోరియం, బియం బిర్లా సైన్స్ సెంటర్ హైదరాబాద్ నందు మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ కి చెందిన హోమియో వైద్యురాలు డా: సేకు నాగ సంయుక్తరాణి వైద్య శిరోమణి అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీతను విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సేకు వెంకటేశ్వర్లు వరలక్ష్మి దంపతులు, పారేపల్లి రామలింగమ్మ ,ఈవిరెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపక సభ్యులు గింజల రమణారెడ్డి,ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, యస్ జి ఎస్ డిగ్రీ కళాశాల జగ్గయ్యపేట కళాశాల ప్రిన్సిపాల్ సేకు రమేశ్, పందిరి ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు,వాసవి క్లబ్ అధికారులు,సభ్యులు అభినందించారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్య దంపతులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఘన సన్మానం




**మల్లేపల్లి, జూలై 1(ప్రజాజ్యోతి):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా దేవరకొండ పట్టణంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, డాక్టర్ రజిత రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి వారి వైద్య సేవలను కొనియాడారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర అధ్యక్షులు వనం మానెమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి సింగిశెట్టి జోష్ణ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ముఖ్య అతిథులుగా జోన్ చైర్‌పర్సన్ గాజుల ఉషారాణి, చార్టర్ ప్రెసిడెంట్ మరియు దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎనలేనివని కొనియాడారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ వేణుధర్ రెడ్డి, డాక్టర్ రజిత రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్వతి, మధుబాల, చేరుపల్లి జయలక్ష్మి, గాజుల రాజేష్, వనం బిక్షమయ్య తదితరులు పాల్గొని వైద్య దంపతులను అభినందించారు.


## తహశిల్దార్ ఎల్ మంగ కు సన్మానం



**నడిగూడెం, జులై 1, ప్రజా జ్యోతి:** స్థానిక తాహశిల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాహశిల్దార్ ఎల్ మంగను వల్లాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి కిన్నెర నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమెను కోరారు. పాలనకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోళ్ళ రాఘవరెడ్డి,బజ్జూరి అచ్చిరెడ్డి,నిండుచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు సమాజానికి ఆదర్శం

### జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఘన సన్మానం



**కొండమల్లేపల్లి, జూలై 1(ప్రజాజ్యోతి):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రముఖ వైద్యులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జయరాం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ భరత్, లక్ష్మీ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ వేదం ఆంజనేయ శాస్త్రితో పాటు పలువురు వైద్యులను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు.వక్తలు మాట్లాడుతూ, డాక్టర్లు తమ సేవా భావంతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా డాక్టర్ వేదం ఆంజనేయ శాస్త్రి గత ఐదు దశాబ్దాలుగా కొండమల్లేపల్లి పట్టణ ప్రజలకు అత్యంత తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించడం విశేషమని పేర్కొన్నారు. ప్రస్తుతం పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ వైద్య వృత్తికి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు.అదేవిధంగా జయరాం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ భరత్ అందిస్తున్న వైద్య సేవలను కూడా ప్రశంసిస్తూ, సమాజంలో వైద్యుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము, కూన భానుచందర్, బొడ్డుపల్లి మల్లికార్జున్, పి. సైదులు, దండు రవికుమార్ తదితరులు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాలాజీనగర్‌లో ఘనంగాఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### ఎల్ హెచ్ ఎస్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు, బెల్లయ్య నాయక్ సేవలను కొనియాడిన నాయకులు



**కోదాడ టౌన్,జూలై 01 (ప్రజా జ్యోతి):** ఎల్‌హెచ్‌పీఎస్ (లంబాడా హక్కుల పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవంతో పాటు సంస్థ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపకుడు జాతీయఅధ్యక్షుడు బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను బాలాజీనగర్‌లో గిరిజన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ సంస్థ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో కోటియా నాయక్ మాట్లాడుతూ, మా తండాలో.. మా రాజ్యం అనే నినాదంతో సాగిన ప్రత్యేక గ్రామపంచాయతీ ఉద్యమం గిరిజనుల్లో చైతన్యం నింపిందని అన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ సాధ్యమైందని పేర్కొన్నారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్‌హెచ్‌పీఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యా సంస్థ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ విద్యా సంస్థ సి ఓ సేకు శీనుబానోతు నందలాల్ (ఎల్‌హెచ్‌పీఎస్ కార్యదర్శి), రాజు నాయక్, రవి నాయక్, సైదా నాయక్ (ఉపాధ్యక్షుడు), నిఖిల్, నాగేంద్ర, తిరుమల్, చాంద్ పాషా, సతీష్, కృష్ణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# గుండా కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

### - వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పదవి విరమణ సన్మానం



**హాలియా,జూలై1(ప్రజా జ్యోతి) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని హాలియా వాసవి క్లబ్ అధ్యక్షులు కేసా శేఖర్ పేర్కొన్నారు. బుధవారం హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన కృష్ణమూర్తికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.విద్యార్థులకు ఎంతో నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన అందించిన సేవలను కొనియాడారు.అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు అలాగే పట్టణంలోని అక్షర కిరణం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగులకు మెడికల్ కిట్లను అందజేశారు.కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు గట్టు రాము,చిట్టిప్రోలు సురేందర్, పాంపాటి వెంకటేశం,గందే మహేష్,నిర్మలాదేవి,నీలా ఉష, నీలా పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు చోట్ల ఓటు ఉంటే...ఒకటి కట్

### -ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు
### -ఇంటింటికి వెళ్లి 'సర్' కార్యక్రమం తనిఖీ
### ఒకే కుటుంబం.. ఒకే పోలింగ్ కేంద్రం ఉండాలి
### -బిఎల్ఓలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం



**హుజూర్ నగర్ జూలై 01 (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బిఎల్ఓలను ఆదేశించారు. బుధవారం ఆయన హుజూర్ నగర్ పట్టణంలో జరుగుతున్న 'సర్' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. **ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలి:**హుజూర్ నగర్ లో బిఎల్ఓలు ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. 2002 నాటి వివరాలకు, ప్రస్తుత వివరాలకు తేడాలను ఎలా గుర్తిస్తున్నారని ఆరా తీశారు. ఇంట్లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు? బిఎల్ఓలు ఫారాలు ఇచ్చారా? ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. బిఎల్ఓలు వెళ్లేటప్పుడే ఫామ్-6, 8 వెంట తీసుకెళ్లాలని సూచించారు. **రెండు చోట్ల ఓటు ఉంటే కట్:**ఎవరికైనా రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే, వారు ఎక్కడ ఉండాలో ముందే నిర్ణయించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లేనిపక్షంలో రికార్డుల ఆధారంగా అధికారులే ఒక చోట ఓటును తొలగిస్తారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉండకూడదని సూచించారు. ప్రజలు అడిగిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కొత్త ఓట్ల నమోదు, తప్పుల సవరణ కోసం ప్రజలు త్వరగా వివరాలు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, బి ఎల్ ఓ లు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదవాళ్ల సొంతింటి కలను నెరవేరుస్తున్న "ఇందిరమ్మపథకం"



**హాలియా, జూలై 1 (ప్రజా జ్యోతి)** :రాష్ట్రంలో ప్రతి పేద వాడి చిరకాల వాంఛ అయిన సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతుందని హాలియా మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ 8వ వార్డులో కాంసాని గోవిందమ్మ,మేకల అంజలి ల ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డితో కలిసి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ముఖాల్లో ఆనందం చూస్తే కడుపు నిండి పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లక్షల మంది లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,పట్టణ పార్టీ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు, కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణ సాగర్ ఎడవల్లి రంజిత్,కాంగ్రెస్ నాయకులు పొదిల కృష్ణ, సపావత్ పాండు నాయక్, మహమ్మద్ బాబుద్దీన్,నెర్మటీ వెంకట్ రెడ్డి,అన్వరుద్దీన్,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్,వార్డు అధికారులు ఉమర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చదువు ఎలా సాగుతుంది ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా

### -హుజూర్ నగర్ గర్ల్స్ హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
### -చాక్ పీస్ పట్టి విద్యార్థులకు లెక్కలు నేర్పిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్ నగర్ జూలై 01 (ప్రజా జ్యోతి):** చదువుతో పాటు క్రమశిక్షణపై విద్యార్థులకు దిశానిర్దేశం ఆయన జిల్లాకు బాస్.. నిత్యం ఫైళ్లు, సమీక్షలతో బిజీగా ఉంటారు. కానీ, ఒక్కసారిగా కలెక్టర్ తన హోదాను పక్కన పెట్టి లెక్కల మేస్టార్ అవతారమెత్తారు. చేతిలో చాక్ పీస్ పట్టుకుని బ్లాక్ బోర్డుపై లెక్కలు వేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. బ్లాక్ బోర్డు వద్దకు వెళ్లి-పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ నేరుగా తరగతి గదిలోకి వెళ్లారు. అక్కడ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. చదువు ఎలా సాగుతోంది. ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంలో ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా బ్లాక్ బోర్డు దగ్గరకు వెళ్లి విద్యార్థులకు లెక్కలు బోధించారు. కష్టమైన సూత్రాలను సులభంగా ఎలా గుర్తుంచుకోవా లో వివరించారు. కలెక్టర్ స్వయంగా పాఠాలు చెబుతుంటే విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. అనుమానాలు నివృత్తి. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్ ఓపిగ్గా నివృత్తి చేశారు. చదువుపై ఏకాగ్రత ఉంచాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బడికి రావాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి డివిజనల్ అధికారి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ ను ముట్టడించిన సిపిఐ శ్రేణులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 01(ప్రజాజ్యోతి):** ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలోజరిగిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూజెండాలు మారినా అజెండాలు మాత్రం మారడం లేదని ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకుల్లో మార్పు రావడంలేదని,కేవలం అధికారం సాధించడమే లక్ష్యంగా నోటికొచ్చిన వాగ్దానాలు చేసి అవి అమలు పరచలేక గారడీ మాటలతో కాలం వెళ్ళబుచుతున్న పాలకులకు ప్రజలు సరైన సమయంలో తగు రీతిలో గుణపాఠం నేర్పుతారని ఇది చరిత్ర చెబుతున్న సత్యం అని,బీసీల ఉద్ధరణకు పాటుపడతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు 21 హామీలు ఇచ్చి ఉన్నారని అందులో ఏ ఒక్కటి కూడా అమలు జరగలేదని అలాగే ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క ఫ్రీ బస్సు మినహా మిగతా ఏ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయలేకపోయిందని ముఖ్యంగా రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతులకు అందడం లేదని అలాగే పెన్షన్లు రెట్టింపు చేస్తా మన్న వాగ్దానం కూడా నీటి పాలయ్యిందని కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామన్న మాట కూడా ఏటిపాలయ్యిందని సూర్యాపేట జిల్లా వ్యాపితంగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నేటి నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న విబిజి రాంజీ చట్టాన్ని ఎత్తివేసి గతంలో లాగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అలాగే అర్థం లేకుండా ఎలాంటి ముందు చూపు లేకుండా ప్రవేశపెట్టిన యూరియా యాప్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే యూరియా యాప్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఉస్తేల సృజన మేకల శ్రీనివాస్, కంబాల శ్రీనివాస్ బద్దం కృష్ణరెడ్డి,పోకల వెంకటేశ్వర్లు బూర వెంకటేశ్వర్లు బత్తినేని హనుమంత రావు కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లీశ్వరి, రెమిడాల రాజు, అనంతుల మల్లిశ్వరి, కడియాల అప్పయ్య ఖమ్మంపాటి రాము, గుగులోతు రాజారాం, చామల అశోక్ కుమార్ ,చిలక రాజు శ్రీను,జడ శ్రీనివాస్ రేగట్టే లింగయ్య ఎడెల్లి శ్రీకాంత్,బూర సైదులు,పెన్డ్రా కృష్ణ ఐలాపురం లక్ష్మి,పొదిలి వెంకటమ్మ పాల్గొన్నారు.



# కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ‘ఆపరేషన్ రోప్

**-ఫుట్‌పాత్‌ల పై ఆక్రమణల తొలగింపు**





**కోదాడ టౌన్,జూలై 01(ప్రజా జ్యోతి):**
కోదాడ టౌన్: కోదాడ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు, పాదచారుల భద్రత కొరకు కోదాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈరోజు ‘ఆపరేషన్ రోప్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మున్సిపల్ సిబ్బంది సహకారంతో కోదాడలోని రంగ థియేటర్ చౌరస్తా నుండి సూర్యాపేట రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన నెట్టుడు బండ్లు (పుష్ కార్ట్స్), ఇతర దుకాణాలను పూర్తిగా తొలగించడం జరిగింది. భవిష్యత్తులో వ్యాపారులు మళ్లీ ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా ఉండేందుకు వీలుగా దుకాణాల ముందు స్పష్టమైన ‘రెడ్ లైన్’ (ఎరుపు గీత) గీశారు. వ్యాపారస్తులు ఎవరూ కూడా ఈ రెడ్ లైన్ దాటి ముందుకు రాకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్ల విస్తరణకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.




# త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా హౌసింగ్ కాలనీ ఓపెనింగ్

**మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలీ**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్ జూలై 01 (ప్రజా జ్యోతి):**
హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు,మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ,హార్టికల్చర్ పిడి నాగయ్య,మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి, తహసీల్దార్ కవిత, సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.



## వి బి జి రామ్ జి పథకాన్ని తక్షణమే రద్దు చేయాలి

# సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండు నాయక్

**మఠంపల్లి జూలై 1 (ప్రజా జ్యోతి):**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిన అమలు చేయాలని,యూరియా యాప్ ను రద్దుచేసి నేరుగా రైతులకు యూరియా అందించాలని, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను రద్దు చేయాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మఠంపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై ఎంపీడీవో సుమంత్ రెడ్డి కి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు పాండు నాయక్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి ఉపాధి కూలీల పొట్ట కోట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేస్తున్న నూతన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,సిఐటియు నాయకులు పోడిచేటి రాము, రైతు సంఘం నాయకులు శీనా నాయక్, రైతు సంఘం నాయకులు హరియానాయక్, భూక్య శంబయ, భూక్య మట్టపల్లి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పరిశుభ్రతలో సరికొత్త విప్లవం

**- వ్యర్థాల విభజనపై హాలియా మున్సిపాలిటీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం**



**హాలియా,జూలై 1 (ప్రజా జ్యోతి):**
పట్టణ పరిశుభ్రతలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 అమలులో భాగంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలో సోర్స్ లెవెల్ సెగ్రిగేషన్ (మూలంలోనే వ్యర్థాలను వేరు చేయడం)పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ తమ తమ ఇళ్ల నుండి వెలువడే వ్యర్థాలను తడి,పొడి,హానికర వ్యర్థాలుగా విడివిడిగా వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు.తడి వ్యర్థాలను ఇంటివద్దే వేరుచేసి ఇచ్చినట్లయితే వాటి ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేసుకోవచ్చని,అలాగే పొడి వ్యర్థాలను సేకరించడం ద్వారా రీసైక్లింగ్‌కు పంపించి పర్యావరణ పరిరక్షణకు, మున్సిపాలిటీ పరిశుభ్రతకు ఎంతగానో తోడ్పడవచ్చని ఆయన ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు.ఈ విశేష అవగాహన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు, పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు,మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాఠశాలకు బీరువా బహుకరణ

**-పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా**

**-వార్డు కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్**



**హుజూర్ నగర్ జూలై 01 (ప్రజా జ్యోతి):**హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని మల్లన్ననగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, బుధవారం స్థానిక 2వ వార్డ్ కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ పాఠశాలకు ఒక బీరువాను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తాననితెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు, వనిత క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యడవల్లి మత్స్యశాఖసొసైటీ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కైవసం



**నూతనకల్ ..జూలై 01 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన మత్స్యశాఖ సొసైటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి చైర్మన్ పదవిని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుంగతుర్తి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కారణంగానే ఈ ఎన్నికల్లో తమ పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమపై విశ్వాసం ఉంచి గెలిపించారని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని విజేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ ఉప సర్పంచ్ దిండిగాళ్ళ భూలక్ష్మి వెంకన్న మన్యం ముత్తయ్య తలారి వీరయ్య వనం వెంకన్న పిట్టల భరత్ నక్క లింగయ్య బంటు శీను మన్యం మల్లేష్ కట్ట వెంకన్న గాజువాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు..